# మహానీయుడు

## కె. తాయారమ్మ

సంజ దీపం వెలిగించి వీధి గేట్లోకి వచ్చి నిలుచుంది మంజీర భర్త ఆఫీసు నించి ఇప్పుడప్పుడే రాడు అతను వచ్చే సరికి రాత్రి తొమ్మిది గంటలవుతుంది పిల్లలిద్దరూ సినిమా కెళ్లారు ఇంట్లో ఒంటరిగా మిగిలిపోయింది మంజీర

వంట మనిషి కాంతమ్మ ఇరుగు పొరుగు వాళ్లతో పిచ్చాపాటీ మాట్లాడుతూ కూచుంటుంది ఈ సమయంలో బర్తకి వంటకాలన్నీ వేడిగా వుండాలి! అందుచేత ఎనిమిది గంటలకి వంట మొదలెడుతుంది కాంతమ్మ అందరూ భర్త వచ్చేకే భోజనాలు చేస్తారు కవిత, నవత పక్కన లేందే భోజనం సహించదు భార్గవకి

భార్గవ ఒక కంపెనీకి మేనేజింగ్ డైరక్టర్. వారి సంతానం కవిత, నవత

వచ్చే పోయే వాహనాలతో సందడిగా వుంది రోడ్డు అటు వైపే చూస్తూ నిలుచుంది మంజీర ఆమెను కందిరీగల్లా చుట్టుముడుతున్నాయి ఆలోచనలు ఇవాళ ఆ అబ్బాయిని చూసిన దగ్గర నించీ ఆమె మనస్సు మనస్సులో లేదు.

జీవన స్రవంతిలో ఎన్నో సంఘటనలు కొట్టుకు పోతూ వుంటాయి కాని ఈ సంఘటన సరికొత్తగా వుండి మనసును కలచి వేస్తున్నది

ఉదయం తను ఏదో పనిలో మునిగి వుంది అప్పుడొచ్చాడు ఆ అబ్బాయి "మేడమ్ ఈ ఉద్యోగం నా కెంతో అవసరం! ఇంటర్వ్యూ కూడా బాగా చేసేను! మెరిట్ కూడా వుంది! మీరు నా మీద దయ చూపించి సార్‌కి చెప్పండి!" సన్నని అభ్యర్థన తొంగి చూసింది ఆ అబ్బాయి గొంతులో

మంజీర హృదయం ద్రవించింది

ఆ అబ్బాయి ముఖంలోకి ఓ సారి చూసింది పలుచని పెదవులు, సూటి ముక్కు, విశాలమైన నుదురు, అందంగా దువ్వుకున్న క్రాఫు, చక్కని పలువరస, నాజూకుగా వున్నాడు ఆ రూపం ఎప్పుడో ఎక్కడో చూసినట్టనిపిస్తూంది

'ఎక్కడ?' జ్ఞాపకం మసక మసకగా వుంది

ఆ అబ్బాయికి ఇరవై ఏళ్లుంటాయి

మగబిడ్డలు లేని తనకి ఆ అబ్బాయిని చూస్తూ వుంటే ఎంతో ముచ్చటగా వుంది "తనకి మగబిడ్డ అంటే నిజంగా అంత అభిమానమా?" అంతరాత్మ వేసిన ప్రశ్నకి నిలువుగా కుంచించుకుపోయింది హృదయంలో సన్నని బాధ మెలి తిరిగింది

"మేడమ్ నేను మా తాతయ్యని, నాన్నమ్మని పోషించాలి! వాళ్లు అష్టకష్టాలు పడి నన్ను పెంచి పెద్దవాణ్ని చేశారు!"

'మీ అమ్మా నాన్నా?' మంజీర ప్రశ్నించింది

"మా నాన్న నేను పుట్టక ముందే పోయారు! మా అమ్మ తరువాత పోయింది!'

మీదే వూరు?'

"రాజమండ్రి దగ్గర ఒక పల్లెటూరు!

గతుక్కుమంది మంజీర అయితే ఈ అబ్బాయి ? కన్నులలో సన్నని నీటి తెర మెరిసింది

ఆ అబ్బాయి దీనంగా తన వైపే చూస్తున్నాడు "నేను ఆయనతో మాట్లాడుతాను! నువ్వెళ్లిరా!' అంది అప్పటికి

మంజీర మనస్సు పరిపరి విధాల పరుగెడుతున్నది ఇంత వరకు తను భర్తను ఏమీ అర్థించ లేదు నోరు విప్పి ఏదీ అడగలేదు అతనే అన్నీ తెలుసుకుని సమకూరుస్తున్నాడు తన మనస్సును ఏ నాడూ నొప్పించలేదు కాని కాని అతని ఆఫీసు విషయాలలో తల దూరిస్తే ఏమంటాడో? తలుచుకుంటే ఈ ఉద్యోగం వేయించడం భర్తకేమీ ఘన కార్యం కాదు! కంపెనీ ఫుల్ పవర్స్ ఇచ్చింది అతనికి

ఆ అబ్బాయి దీనమైన ముఖం ఆమె కన్నులలో మెదులుతూంది

"ఎలాగైనా అతనికి ఉద్యోగం వచ్చేలా చూడాలి!"

దృఢ నిశ్చయం చోటు చేసుకుంది మంజీరలో

ఇంతలో పిల్లలు వచ్చేరు "మమ్మీ మంచులో నించున్నావేం?" అంటూ పలకరించేసరికి, ఆలోచనలనుండి తేరుకుని వాళ్ల వెంట లోపలికి నడిచింది మంజీర

మరి కొద్ది క్షణాలలో భార్గవ కూడా వచ్చాడు అందరూ కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించారు

"ఈ సంగతి భర్తతో ఎలా చెప్పాలి?" అన్న సమస్య వేధించసాగింది మంజీరని

భార్గవ వక్కపొడి నోట్లో వేసుకుని తన గదిలోకి నడిచాడు పిల్లలు వాళ్ల గదిలోకెళ్లి పుస్తకాలు ముందేసుకు కూచున్నారు

మర చెంబుతో మంచినీళ్లు పట్టుకుని భర్త గదిలోకి నడిచింది మంజీర,

బిజినెస్ జర్నల్ తిరగేస్తూ పడుకున్నాడు భార్గవ మంచం మీద అతని కాళ్ల దగ్గరగా కూచుంది మంజీర.

"ఏమోయ్ ఏమిటి విశేషం?" అంటూ కొంటెగా నవ్వాడు భార్గవ

"ఏమండీ మీ ఆఫీసులో ఉద్యోగం ఎవరికిచ్చారు?"

"హతోస్మి! రస భంగం!" అంటూ లేచి కూచున్నాడు భార్గవ

మంజీర ముఖం ప్రశ్నార్థకంగానే వుంది భర్త సమాధానం కోసం ఎదురు చూస్తున్నట్టున్నాయి ఆమె కళ్లు

"ఏ ఉద్యోగం మంజీరా?" ఆమె భుజం చుట్టూ చేతులు వేస్తూ అడిగాడు భార్గవ

"నిన్న ఇంటర్వ్యూలు జరిగిన ఉద్యోగం!"

"ఇంకా ఎవర్నీ వెయ్యలేదు! మెరిట్ వుంటే అనుభవం లేదు అనుభవం వుంటె మెరట్ లదు ఈ రెండూ వుంటే ఇంకొకటి లేదు!"

"మీ దృష్టిలో ఎవరైనా వున్నారా?"

"లేరు! నేను రికమెండేషన్లకి లొంగనన్న సంగతి నీకు తెలుసుగా?"

"ఏమండీ నేనొక్క మాట అడుగుతాను ఏమీ అనుకోరుగా?" నెమ్మదిగా అంది మంజీర

"అనుకోను చెప్పు!" భార్గవ భరోసా ఇస్తూ వుంటే పులకరించి పోయింది మంజీర ఉదయం తన దగ్గరికి ఆ అబ్బాయి వచ్చినది మొదలు వెళ్లే వరకూ జరిగిన సంగతంతా అతనితో చెప్పింది

భార్గవ ఆలోచనలో పడ్డాడు

వారం రోజులు దొర్లిపోయాయి

భర్త దగ్గరనించి ఏ విధమైన సమాధానం రాలేదు అతను కంపెనీ వ్యవహారాలతో బిజీగా వున్నాడు ఇంటి పట్టునే వుండడం లేదు

మంజీర మనస్సు పరి పరి విధాల పోతోంది అసలు తనెందుకు అలా ప్రవర్తించింది ఈ విషయంలో? ఇన్నేళ్ల కాపురంలోనూ భార్గవని ఏమీ కోరలేదు అది అతనికీ తెలుసు! కాని ఈ విషయంలో ఎందుకు అతను ఉదాసీనంగా వున్నాడో అర్థం కావడం లేదు మంజీరకి

"మమ్మీ నువ్వు ఈ మధ్య ఏదోలా వుంటున్నావు?" అన్నారు పిల్లలిద్దరూ

నిజమే ఈ మధ్య తన మనసు స్థిమితంగా వుండడం లేదు ఈ నిర్లిప్త వైఖరి తనకే కొత్తగా వుంది వింతగా కూడా అనిపిస్తూంది.

రోజూ ఆ అబ్బాయి వచ్చి వెళ్తున్నాడు ఆ అబ్బాయిని చూస్తూ వుంటే మనస్సు ఏదో భావనకి లోనవుతూంది అనిర్వచనీయమైన వాత్సల్యం ఏదో పొంగి పొరలుతోంది. అనుక్షణం ఆ అబ్బాయి మంజీర కనులలో నే మెదులుతున్నాడు

ఎప్పుడూ ఆ బాబు తన కళ్ల ముందే కదలాడితే? తన ఆలోచనకి తనే నవ్వుకుంది మంజీర "తనెవరు? అతనెవరు?"

ఆ రోజు ఉదయం భర్త ఎవరితోనో ఫోన్లో గట్టిగా మాట్లాడుతున్నాడు

చెవులు రిక్కించి ఆ మాటలు వినసాగింది మంజీర






"నో సారీ ఆ ఉద్యోగం అప్పుడే ఒకరికి ఆఫర్ అయిపోయింది! సారీ! ఏమనుకోకండి! ఉన్నది ఒక్క ఉద్యోగం! మూడు వేల అప్లికేషన్లు వచ్చాయి! వారం రోజులుగా తల బద్దలు కొట్టుకుంటున్నాను అనుకోండి! అబ్బే! మినిష్టర్‌గారి రికమండేషన్ కాదండీ! ఇక ఉంటా!"

మంజీర చేతిలోని గాజు కప్పు క్రింద పడి పగిలిపోయింది

ఆ శబ్దానికి అటు వైపు ఒకసారి చూసి వీధిలోకి నడిచి కారు స్టార్ట్ చేశాడు భార్గవ

సన్నని బాధ మెలి తిరిగింది మంజీర హృదయంలో "ఆ అబ్బాయికి తన ముఖం ఎలా చూపిస్తుంది? పెద్ద మేనేజింగ్ డైరెక్టర్ భార్య తను! కాని కాని ఈ చిన్ని సహాయం చెయ్యలేకపోయింది"

అవమానంతోటీ, సిగ్గుతోటీ, కోపంతోటీ ఆమె ముఖం జేవురించింది

మరో నాలుగు రోజులు దొర్లాయి ఈ నాలుగు రోజుల్లోనూ ఆ అబ్బాయి ఒక్కసారి కూడా రాలేదు 'ఉద్యోగం ఇంకొకరికి దక్కిపోయిందని తెలిసిపోయి వుంటుంది"

సన్నని నిట్టూర్పు వెలువడింది మంజీర నుండి

చాలా రోజుల తరువాత అన్నాడు భార్గవ-

"మంజీరా నువ్వు మునపట్లా వుండడంలేదు! ఒంట్లో ఆరోగ్యం సరిగ్గా లేదా? డాక్టర్ దగ్గరకి తీసికెళ్లనా?" లాలన, మార్దవం వుట్టిపడ్డాయి భార్గవ గొంతులో.

మంజీర కనులలో నీరు తొణికిసలాడింది తనెందు కిలా వుందో భర్తకి తెలీదా? ఎంత అందంగా మోసగించాడు భార్గవ?

చిన్నగా నవ్వి వూరుకుంది

నెల రోజులు తిరిగాయి ఆ రోజు ఉదయం మంజీర ఏదో పని చేసుకుంటూవుంటే వచ్చాడు ఆ అబ్బాయి

మంజీర కళ్లు వెలిగాయి

'మేడమ్!" మెల్లగా పిలిచాడు

ఊ!" అంది నిర్లిప్తంగా! అతగాడికి తనేం సమాధానం చెప్తుంది? షణకాలం మౌనంగా వుండిపోయింది

"మేడమ్! నాకు ఉద్యోగం వచ్చింది!

ఎక్కడ? ఎప్పుడు?" లాంటి ప్రశ్నలు ఉదయించాయి మంజీరలో

మేడమ్ మీ దయవల్ల నేను మా తాతయ్యనీ, నాన్నమ్మనీ పోషించుకునే శక్తి గలవాడి నయ్యాను!'

విచిత్రంగా చూసింది మంజీర 'ఏమిటి బాబూ నువ్వంటున్నది? నీ ఉద్యోగానికీ నా దయకీ ఏమిటి సంబంధం?'

"నాకు భార్గవగారు ఆ ఉద్యోగం ఇచ్చారు!

వెంటనే వచ్చి మీకు చెప్పాలనుకున్నాను! కాని మర్నాడే ఆఫీసు పనిమీద కేంప్ కెళ్లాల్సి వచ్చింది! తరువాత నాన్నమ్మనీ, తాతయ్యనీ తీసుకురావడానికి వెళ్లాను! నా ఈ ఆలస్యానికి నన్ను మన్నించండి!'

అవాక్కయింది మంజీర.

ఆక్షణంలో భర్త ఔన్నత్యం ఆమెను ఏ మనోజ్ఞ లోకాలకో తీసుకు పోయింది

వస్తాను మేడమ్!" అన్న ఆ అబ్బాయి మాటతో వాస్తవంలోకి వచ్చింది

మీ నాన్నమ్మ, తాతయ్య!" అంటూ ఏదో అడగబోయింది మంజీర

'వాళ్ళు మిమ్మల్ని చూడాలంటున్నారు మేడమ్!

'ఆ దేవతని మాకు ఒక్కసారి చూపించు బాబూ!" అంటున్నారు 'ఒకసారి తీసుకు వస్తాను' అంటూ వెను దిరిగాడు అతను

తను దేవతా?" వేదాంతిలా నవ్వుకుంది మంజీర భర్త భార్గవమీద చిరుకోపాన్ని ప్రదర్శించింది తనని జోక్ చేసినందుకు.

మంజీర చుబుకం పట్టుకుని బుజ్జగించాడు భార్గవ తనని క్షమించమంటూ

'లోకంలో ఎందరు స్త్రీలకి ఇలాంటి భర్తలు లభిస్తారు?" అనుకుంది మంజీర గర్వంగా

రోజులు దొర్లి పోతున్నాయి ఆ అబ్బాయి అప్పుడప్పుడు వచ్చి వెళుతున్నాడు

ఒకరోజు వాళ్ల నానమ్మని తాతయ్యనీ తీసుకు వచ్చాడు ఆ అబ్బాయి అప్పుడు భార్గవ ఇంట్లో

# మహనీయుడు

లేడు!

వాళ్ళిద్దరూ పండు వృద్ధులు' వాళ్ల దగ్గిరకి నడిచింది మంజీర

"అమ్మా! మిమ్మల్ని గురించి అబ్బాయి అంతా చెప్పాడు! తల్లి తండ్రులు లేని ఆ బిడ్డకి మీరే తల్లి దండ్రులు!" అన్నారు వాళ్ళు ఇద్దరు.

"బాబు మా బిడ్డలాంటి వాడు"అంది మంజీర వాళ్ల ముఖాలలోకి చూస్తూ. అంతే ఒక్కసారి తుళ్ళిపడింది వాళ్ళిద్దర్నీ ఎప్పుడో, ఎక్కడో చూసిన గుర్తు.. గతం తీలగా.. మసకగా అంతా అయోమయం అగమ్య గోచరంగా వుంది!

ఆ వృద్ధురాలు కూడా ఒకసారి ఈమె ముఖంలోకి. చూసి, "నువ్వు నువ్వు మంజీర కదూ?" అంది కళ్లజోడు సవరించుకుంటూ

"అవును!" అంది. సందేహం లేదు! వీళ్ళు వీళ్ళు. వాళ్లే ఎప్పటిదో చిన్న చిన్న జ్ఞాపకం అలా అలా గతాన్ని తాకింది

పదహారేళ్ల పడుచు పిల్ల మంజీర నును సిగ్గు దొంతరల నూత్న వధువుగా ఆ ఇంట అడుగు పెట్టింది మంజీర భర్త సత్యమూర్తి వ్యవసాయం చేస్తున్నాడు ఆ ఊర్లో బంగారు బొమ్మ లాంటి కోడల్ని చూసి పొంగి పోయారు సత్యమూర్తి తల్లిదండ్రులు

నెల రోజులు సరదాగా గడిచాయి ఆ రోజు పక్క ఊరు జాతరకెళ్ళిన సత్యమూర్తి తిరిగి రాలేదు ఎవరో చెప్పారు ఏరు దాటుతూ వుంటే కొత్త నీరు వచ్చి సత్యమూర్తిని పొట్టన పెట్టుకుందని

తల్లి దండ్రులిద్దరూ నేల కూలిపోయారు దుఃఖోద్వేగంతో

చిత్తరువులా నిలుచుండిపోయింది మంజీర

తరువాత మంజీర తల్లి దండ్రులు వచ్చి ఆమెను తీసుకు వెళ్ళిపోయారు.

పుట్టినింట్లో దుర్భరంగా రోజులు వెళ్లదీస్తున్న మంజీర ఒక్క సంగతి తెలిసి వేదాంతిలా నవ్వుకుంది తన నెల రోజుల సంసారిక జీవితానికి గుర్తుగా తను తల్లి కాబోతోందని!

ఆసుపత్రిలో మగ బిడ్డను ప్రసవించింది మంజీర మంజీర భవిష్యత్తుకి బిడ్డ అడ్డు కాకూడదని, వీలైతే ఆమెకు మళ్ళీ పెళ్లి చెయ్యాలనీ నిశ్చయించుకున్నారు ఆమె తల్లిదండ్రులు!

బిడ్డను దూరం చేసుకోలేనని ఏడ్చింది మంజీర ఇంతలో అత్త మామలు వచ్చి అర్థించారు బిడ్డని ఇమ్మని

మౌనంగా వుండిపోయింది మంజీర


నెత్తురు కందలా వున్న ఆ పసి బిడ్డని తీసుకు వెళ్ళిపోయారు సత్యమూర్తి తల్లి దండ్రులు

కొన్నాళ్ళు గడిచిపోయాయి

తరువాత భార్గవ కోరి పెళ్లి చేసుకున్నాడు మంజీరని

ప్రస్తుత జీవితంతో రాజీ పడి, ఆదర్శ గృహిణిగా


ఎల్లప్పుడూ ఇంటా బయటా –
మీకు అందుబాటులో ఉండేవి ప్రకాష్ లైట్స్
కరెంటు లేని సమయంలో కళ్ళు మిరు మిట్లు గొలిపే వెలుగునిస్తాయి ప్రకాష్‌లైట్స్




ప్రకాశ్ లైట్స్ ఎసి డిసి లాంతర్లతో సైతం అనేక సైజులలో, రంగులలో నమూనాలలో దొరుకుతున్నాయి సొగసైన ఆకారంలో దీర్ఘకాల మన్నికకు, వినియోగానికి నాణ్యమైన, గట్టిదనం గల పరికరాలతో తయారు చేయబడ్డాయి అంజలీ కిచెన్‌వేర్ తయారీదారుల ప్రత్యేక కానుక ప్రకాశ్ లైట్స్ అన్ని జనరల్, ఎలక్ట్రికల్, నావెల్టీ దుకాణాలలోనూ లభిస్తున్నాయి

Prakash

Distributors for Andhra Pradesh
Mahavir Combines
5 9 1115 Kanchenjunga Complex King Kothi Road,
Hyderabad-500 001
Tel 231198 235856

జీవితాన్ని గడుపుతూ కాలచక్ర పరిభ్రమణంలో గిర్రున తిరిగి పోతోంది మంజీర.

"అమ్మా మంజీరా బిడ్డలెంత మంది?" మెల్లగా ప్రశ్నించింది వృద్ధురాలు

ఉలిక్కి పడింది మంజీర. గతం ఒక్క సారి కరిగిపోయింది వర్త మానం కర్తవ్యాన్ని బోధిస్తూంది "ఇద్దరు ఆడపిల్లలు!" అంది తల వంచుకుని

"సంతోషం తల్లీ! కన్నెరిగించకపోయినా కడుపు ఎరిగిస్తుందంటారు! ఆనాటి నెత్తురు కండలాంటి బిడ్డ నీకేం గుర్తుంటాడూ?" అంది ఆమె.

"బాబు తన బిడ్డ! అతన్ని చూసిన దగ్గర నించీ అనుకుంటోంది, ఏదో విడదీయరాని బంధం తమ మధ్య వుందని! కాని కాని.. ఇప్పుడు ఆ బిడ్డని తన బిడ్డగా ప్రకటించగలదా? ఇప్పుడు తను భార్గవ ఇల్లాలు! సత్యమూర్తితో తన గతం చాలా స్వల్పమైనది

భార్గవతో తన సంసారిక జీవితం ఇరవై ఏళ్ళు. ఇప్పుడు తనకో మగబిడ్డ వున్నాడని చెప్తే అతనేమనుకుంటాడు? ఈ సంగతి ముందే ఎందుకు చెప్పలేదని నిలదీస్తాడు.

"భగవాన్ నాకీ కొత్త సమస్యని ఎందుకు తెచ్చి పెట్టావయ్యా?" అనుకుంది మంజీర హృదయగతంగా.

తన కళ్ల ముందే తన బిడ్డ వున్నా ఏమీ చెయ్యలేని దుస్థితి తనది!

ఈ విషయం గుప్తంగా వుంచమన్నట్టు చూసింది మంజీర ఆ వృద్ధ దంపతుల వైపు.

అంగీకార సూచకంగా తల ఊపారు వాళ్లిద్దరు అంత వరకూ కవిత నవతలతో కార్డ్సు ఆడుతున్న బాబు "వెళ్దాం!" అంటూ వాళ్ల దగ్గరకు వచ్చాడు.

అందరూ వెళ్లిపోయారు

"అప్పుడప్పుడు వస్తూ వుండండి!" అంది మంజీర వాళ్లని.

తరువాత అన్ని విషయాలూ వాళ్లనుండి గ్రహించింది మంజీర సత్యమూర్తి పోయిన తరువాత దాయాదుల వలన భూములన్నీ పోయాయనీ, ఒక మహనీయుడి దయా ధర్మాలతో బాబు ఇంత వాడయ్యాడనీ, ఆ వ్యక్తిని దైవమే తమకు చూపించాడనీ చెప్పారు వాళ్లిద్దరు

ఆరోజు మంజీర ఆ వృద్ధ దంపతులతో మాట్లాడుతూంది ఇంతలో భార్గవ వచ్చాడు

బాబూ మీరా ?" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించారు వాళ్ళు


ఇదేమీ అర్థంకాని మంజీర తెల్లబోయి చూస్తూ వుండిపోయింది

"అమ్మా మంజీరా ఈయనే ఆ దేవుడు! మా మనవణ్ని ఇంతవాణ్ని చేసింది ఈ మహానుభావుడే!" ఆనందంగా చెప్తున్నారు ఆ వృద్ధ దంపతులు.

అవాక్కయింది మంజీర "తన బిడ్డని ఇంత వాణ్ని చేసింది భార్గవా? భార్గవ నిజంగా దేముడు!"

ఆరాధనా గౌరవం నిండిన చూపులతో భార్గవని చూస్తూ వుండిపోయింది మంజీర

# ఇ వేమన పద్యాలు




మదము వలన గలగి మాటలు బహు పలికి
ముచ్చు సుద్దులాడి మోసపుచ్చి
కాసు రాబెరికెడు కష్టుండు గురుడౌన
విశ్వదాభిరామ వినురవేమ

చిన్నగా నవ్వి లోపలికి వెళ్లిపోయాడు భార్గవ

ఆ రాత్రి అలా ఆలోచిస్తూ పడుకుంది మంజీర భార్గవ ఆమె దగ్గరగా వచ్చాడు "మంజీరా ఈ రోజు వరకూ మన ఇద్దరి మధ్యా ఏ రహస్యాలూ లేవు! ఉండకూడదనే నా అభిప్రాయం! బాబు నీ బిడ్డ అని నా అభిప్రాయం! బాబు నీ బిడ్డ అని నాకు తెలుసు! మన పెళ్లికి ముందే మీ నాన్నగారు నాకు చెప్పారు!

కొడుకు పోయిన దుఃఖంతో వున్న సత్యమూర్తి తల్లి దండ్రులకి బిడ్డనిచ్చామని చెప్పారు! నాకు ఈ సంగతి తెలిసినట్లు నీకు తెలియకూడదన్నారు. నీ బిడ్డని నీకు చూపించాలనే, ఉద్యోగం మిషతో బాబుని నీ దగ్గరకు వచ్చేలా చేశాను! నిజానికి ఆ ఉద్యోగం ముందుగా బాబుకే రిజర్వు చేయబడింది!" అన్నాడు

ఆనందం ఆశ్చర్యం మిళితమైన చూపులతో భార్గవనే చూస్తూ వుండిపోయింది మంజీర.

"మంజీరా ఒక్క మాట! రేపటి నించీ బాబు కవిత, నవతలతో ఇక్కడే వుంటాడు! బాబు నా బిడ్డ మంజీరా! బాబు నా బిడ్డ!"

సజల నయనాలతో భార్గవ వైపు చూస్తూ వుండిపోయింది మంజీర

"మంజీరా బాబుతో పాటు వాళ్ల నాన్నమ్మా, తాతయ్యలు కూడా మన ఇంట్లోనే వుంటారు!" అన్నాడు భార్గవ.

"ఏమండీ మీరు నిజంగా దైవం!" అంటూ భార్గవ ఎద మీద వాలిపోయింది □